www.jananinadam.com

Follow:

జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

తెలుగు దినపత్రిక



బుధవారం 14 -10 - 2026

సంపుటి : 2 సంచిక : 157

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాష్

Editor: JADAV ROHIDAS

పేజీలు : 04

వెల: రూ.2.00

Simultaneously published from ,Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



మోదీపై వ్యాఖ్యలు..

పరువు నష్టం కేసులో రాహుల్‌కు సుప్రీంలో తాత్కాలిక ఊరట

2వ పేజీలో...

- పరువునష్టం కేసు విచారణపై కింది కోర్టు విచారణపై స్టే
- మహారాష్ట్ర ప్రభుత్వం, ఫిర్యాదుదారుకు నోటీసులు
- నాలుగు వారాల్లో స్పందన తెలియజేయాలని ఆదేశం
- 2018 రాజస్థాన్ సభలో మోదీపై వ్యాఖ్యల నేపథ్యంలో కేసు

ఢిల్లీ,: ప్రధాని నరేంద్ర మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎదుర్కొంటున్న పరువునష్టం కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో కింది కోర్టు విచారణపై

అధికారం అజమాయిషీకి కాదు

ప్రజలకు సాధికారత కల్పించాలి

ప్రధాని నరేంద్ర మోదీ



ఢిల్లీ,: టెక్నాలజీ, డేటా, నాలెడ్జ్, ఇన్నోవేషన్ అనేవి నేటి ప్రపంచంలో అత్యంత కీలక శక్తులని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వాటిని కొందరి ప్రయోజనాలకే పరిమితం చేయకుండా.. కోట్లాది మందికి కొత్త అవకాశాలు కల్పించేందుకు ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో మాట్లాడిన ఆయన.. పోటీకి బదులుగా సహకారం, నియంత్రణకు బదులుగా సాధికారత లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం బలమైన పునాదులపై నిలిచి ఉందని ఈ సందర్భగా మోదీ ప్రస్తావించారు. దీంతో 2026-27 ఆర్థిక ఏడాది తొలి త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.8 శాతంగా నమోదైందని పేర్కొన్నారు. హరిత ఇంధన రంగంలోనూ భారత్ గణనీయమైన వృద్ధిని సాధించిందన్నారు. 2014లో దేశ పునరుత్పాదక ఇంధన సామర్థ్యం సుమారు 75 గిగావాట్లుగా ఉండగా.. ప్రస్తుతం అది 300 గిగావాట్లకు ఎగబాకిందని చెప్పుకొచ్చారు. దీంతో స్వచ్ఛ ఇంధన

సింగరేణిలో 15 రోజుల్లో కారుణ్య నియామకాలు

భట్టి విక్రమార్క



హైదరాబాద్ 13:సింగరేణి కార్మికులకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. కారుణ్య నియామకాలను 15 రోజుల్లో పూర్తి చేస్తామని, మారుపేర్ల సమస్యకు అదే గడువులో పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ఏరియా ఆస్పత్రుల్లోనే మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కరోనా సమయంలో విధులకు హాజరుకాక డిస్మిస్ అయిన వారికి వన్‌టైమ్ ఆప్షన్ కింద తిరిగి ఉద్యోగం కల్పిస్తామన్నారు. 1,250 ఎకరాల్లో అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి, నెహ్రూ హౌసింగ్ కాలనీ నిర్మిస్తామని చెప్పారు. ఏరియా ఆస్పత్రులను అభివృద్ధి చేసి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

కరెంట్, నీళ్లు ఇవ్వలేరు కానీ.. బుల్లెట్ ట్రైన్లు గురించి మాట్లాడుతున్నారు: సబితా ఇంద్రారెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి తీవ్ర విమర్శలు

బుల్లెట్ ట్రైన్ అలైన్ మెంట్ ఖరారు కాకుండానే భూసేకరణ చట్టవిరుద్ధమని ఆరోపణ

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వేల ఎకరాలు బలవంతంగా లాక్కుంటున్నారని ధ్వజం



2వ పేజీలో...

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుంచి బలవంతంగా భూ ములు లాక్కుంటోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం

కరవు నివారణ కు

ఫోర్ వాటర్స్ కాన్సెప్ట్

మర్రి శశిధర్ రెడ్డి



హైదరాబాద్: వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో పెరుగుతున్న కరవును ఎదుర్కొనేందుకు తాత్కాలిక చర్యలకు బదులుగా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని ఎన్డీఎంఏ మాజీ ఉపాధ్యక్షుడు , బీజేపీ సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి సూచించారు. దేశవ్యాప్తంగా 'చతుర్విధ జల ప్రక్రియ' (ఫోర్ వాటర్స్ కాన్సెప్ట్)ను అమలు చేయడం ద్వారా కరవు నివారణ సాధ్యమని అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షపాతం లోటు, నీటి నిల్వల తగ్గుదలతో వ్యవసాయం దెబ్బతింటోందని తెలిపారు. గతంలోనూ వరుస కరవులు భూగర్భ జలాలను అడుగంటించి, గ్రామీణ ప్రజల జీవనోపాధిని దెబ్బతీశాయని

ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ.. కేంద్రం, ఈసీకి

సుప్రీంకోర్టు నోటీసులు..!

ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణపై సుప్రీంకోర్టు నోటీసులు

కేంద్రం, ఎన్నికల సంఘం సమాధానాలు ఇవ్వాలని ఆదేశం

తదుపరి విచారణ నవంబర్ 2న జరిగే అవకాశం

2023 చట్టంలోని సెక్షన్ 16ను సవాల్ చేసిన ఏడీఆర్

రక్షణ వల్ల జవాబుదారీతనం తగ్గుతుందని ఏడీఆర్ వాదన



2వ పేజీలో...

ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్లకు చట్టం ద్వారా కల్పించిన విస్తృత న్యాయ పరమైన రక్షణను సవాలు చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి, భారత ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈ రక్షణ రాజ్యాంగంలోని సమానత్వ హక్కు భావప్రకటన స్వేచ్ఛకు సంబంధించిన నిబంధనలకు విరుద్ధమని 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' (ఏడీఆర్) తన పిటీషన్లో పేర్కొంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయామాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్పై స్పందించింది. కేంద్రం, ఎన్నికల సంఘం తమ సమాధానాలను సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 2న చేపట్టే అవకాశం ఉంది.

బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను పరిశీలించిన

తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్..: తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ నెల18 న కర్బలా మైదానంలో తన నేతృత్వంలో జరుగనున్న బతుకమ్మ సంబరాల పురస్కరించుకుని నేడు మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కర్బలా మైదానాన్ని సందర్శించి బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే బతుకమ్మకు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొంటారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ పల్లెల్లో పుట్టిన బతుకమ్మను విశ్వవ్యాప్తంగా జరుపుకుంటున్నారని చెప్పారు. బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళలు, యువతులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఏజెన్సీలోని కానిస్టేబుల్ పోస్టుల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

కవిత డిమాండ్..!

ప్రభుత్వం జారీ చేసిన 2026 పోలీస్ నోటిఫికేషన్పై కవిత అభ్యంతరం

ఈ నిర్ణయంతో గిరిజన యువత 400లకు పైగా పోస్టులు కోల్పోతారని ఆరోపణ

సీఎం రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి



2వ పేజీలో...

తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ పోస్టుల్లో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆమె కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1988లో జారీ చేసిన జీవో 109, తెలంగాణ ఏర్పడిన తర్వాత 2018లో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ 49 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్

హాస్టళ్లకు సరుకుల సరఫరా స్థానిక వెండర్లకే ఇవ్వాలి

హాస్టళ్ల సరకుల సరఫరాకు పీఎంయూ టెండర్లు రద్దు చేయాలని హరీష్ రావు డిమాండ్

స్థానిక వెండర్ల ద్వారానే డీపీసీ పద్ధతిలో సరకులు అందించాలని సూచన

దీనివల్ల చిరు వ్యాపారులకు మేలు, విద్యార్థులకు నాణ్యత అందుతుందని వెల్లడి

కమీషన్ల కోసం బ్లాక్ లిస్ట్ సంస్థకు టెండర్ ఇచ్చారని తీవ్ర ఆరోపణ

పాత విధానం తేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు సరకుల సరఫరా చేసే విధానంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్రావు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సరకుల సరఫరా కోసం నూతనంగా ప్రవేశపెట్టిన పీఎంయూ (ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ యూనిట్) టెండ ర్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానం స్థానిక చిరు వ్యాపారుల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా హరీశ్రావు మాట్లాడుతూ, గతంలో మాదిరిగానే పాఠశాలను ఒక యూనిట్గా పరిగణించి, డీపీసీ (జిల్లా కొనుగోలు కమిటీ) ద్వారా స్థానిక వ్యాపారులకే సరఫరా బాధ్యతలు అప్పగించాలని స్పష్టం చేశారు.."కేవలం కమీషన్ల కోసం కక్కుర్తిపడి, ఇప్పటికే బ్లాక్లో ఉన్న ఒక సంస్థకు టెండర్లు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య" అని హరీశ్ రావు మండిపడ్డారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుని పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

విదేశీ శక్తులతో కలిసి కమ్యూనిస్టుల కుట్ర

కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపణ

వారి ధర్నాల వల్లే ఢిల్లీ మార్కెట్లు దెబ్బతిన్నాయని వ్యాఖ్య

పండుగ సీజన్లో చిన్న వ్యాపారులను నష్టపరుస్తున్నారన్న కేంద్రమంత్రి



దేశంలో అరాచకం సృష్టించేందుకు కమ్యూనిస్టులు, విదేశీ శక్తులతో కలిసి కుట్ర పన్నుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీలో నిరసనల పేరుతో ఈ పార్టీలు ఉద్దేశపూర్వకంగా దేశ ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి... కమ్యూనిస్టుల పాత్రపై ప్రత్యేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్, కమ్యూనిస్టులు చేస్తున్న ధర్నాల వల్ల ఢిల్లీ మార్కెట్

కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

సింగరేణి కార్మికులకు లాభాల వాటా



ప్రజా భవన్లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్సింగరేణి లాభాల్లో కార్మికులకు 34 శాతం వాటా.. కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 బోనస్15 రోజుల్లో పెండింగ్ ఉద్యోగాల సమస్య పరిష్కారానికి చర్యలు..కార్మికుల పిల్లలకు న్యాయం చేస్తామని ప్రకటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,గోదావరిఖని :సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల అభివృద్ధి,

సుప్రీంకోర్టు నోటీసులు..!

మొదటిపేజీ తరువాయి

అసలు వివాదం ఏంటి? 2023లో తీసుకొచ్చిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టంలోని సెక్షన్ 16 ఈ వివాదానికి కేంద్రంగా ఉంది. ఈ నిబంధన ప్రకారం.. ఎన్నికల ప్రధాన కమిషనర్ లేదా ఎన్నికల కమిషనర్గా పనిచేసిన వ్యక్తి, తన అధికారిక విధుల నిర్వహణలో లేదా విధులు నిర్వహిస్తున్నట్లు భావించి చేసిన చర్యలు, మాట్లాడిన మాటలకు సంబంధించి ఆయనపై సివిల్, క్రిమినల్ కేసులను కోర్టులు స్వీకరించకూడదు. ఇవ్వటికే కొనసాగుతున్న అలాంటి కేసులను కూడా కొనసాగించకూడదని ఈ సెక్షన్ పేర్కొంటోంది. ఈ రక్షణ విధుల్లో ఉన్నవారికే కాకుండా, గతంలో ఆ పదవుల్లో పనిచేసినవారికీ వర్తిస్తుంది. అయితే, ఈ నిబంధన రాజ్యాంగబద్ధతనే ఏడీఆర్ సవాలు చేసింది. ఏడీఆర్ అభ్యంతరాలేంటి? సెక్షన్ 16 రాజ్యాంగంలోని ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కు, ఆర్టికల్ 19లోని స్వేచ్ఛకు సంబంధించిన హక్కులను ఉల్లంఘిస్తోందని ఏడీఆర్ వాదిస్తోంది. ఎన్నికల కమిషనర్లకు ఇంత విస్తృత రక్షణ కల్పించడం వల్ల వారి చర్యలపై జవాబుదారీతనం తగ్గుతుందని పిటిషన్లో పేర్కొంది. అధికార దుర్వినియోగం లేదా అవినీతికి సంబంధించిన ఆరోపణలపై న్యాయపరమైన పరిశీలనకు అడ్డంకులు ఏర్పడే అవకాశం ఉందని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికల సంఘం అధికారాలపైనా మరో పిటిషన్ ఎన్నికల సంఘం పనితీరు, దాని అధికారాల వినియోగంపై కూడా సుప్రీంకోర్టులో వేర్వేరు పిటిషన్లు విచారణకు వస్తున్నాయి. ప్రస్తుత సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల సంఘానికి చెందిన అధికారాలను వ్యక్తిగతంగా వినియోగించగలరా లేదా ఆ సంస్థ తరఫున ఏకపక్షంగా వ్యవహరించగలరా అనే అంశంపై దాఖలైన మరో పిటిషన్నై కూడా అక్టోబర్ 5న ధర్మాసనం కేంద్రానికి, ఎన్నికల సంఘానికి, ముగ్గురు ఎన్నికల కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల నిర్వహణపై పర్యవేక్షణ, ఆదేశాలు, నియంత్రణాధికారాలు ఎన్నికల సంఘం అనే సంస్థకు ఉంటాయని పిటిషనర్ వాదించారు. ఈ అధికారాలను సీఈసీ ఒక్కరే వినియోగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపైనా సుప్రీంకోర్టు స్పందన కోరింది. సీఈసీ నియామక చట్టంపైనా భేదాభిప్రాయం 2023 చట్టంలో సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని (సీజేఐ) తొలగించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపైనా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. సెప్టెంబర్ 23న ఈ అంశంపై విచారణ జరిపిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ కేసును రాజ్యాంగ ధర్మాసనానికి పంపాల్సిన అవసరం లేదని అభిప్రాయపడగా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ మాత్రం ఇందులో రాజ్యాంగపరమైన కీలక ప్రశ్నలు ఉన్నాయని పేర్కొని విస్తృత ధర్మాసనానికి పంపాలని సూచించారు. దీంతో ఈ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనానికి అప్పగించాలా వద్దా అనే విషయాన్ని పరిశీలించేందుకు కేసు పత్రాలను సీజేఐ సూర్యకాంత్ ముందుంచాలని ఇద్దరు న్యాయమూర్తులు ఆదేశించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 2023 చట్టం ప్రకారం, నియామక కమిటీలో ప్రధానమంత్రి, లోక్సభలో ప్రతిపక్ష నేత, ప్రధానమంత్రి నామినేట్ చేసే కేంద్ర మంత్రివర్గ సభ్యుడు ఉంటారు. అంతకుముందు, 2023 మార్చిలో అనూప్ బరణ్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఏర్పాటులో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతతో పాటు సీజేఐ కూడా కమిటీలో ఉండాలని పేర్కొంది. ఎన్నికల కమిషనర్లకు కల్పించిన న్యాయపరమైన రక్షణ, వారి అధికారాల వినియోగం, నియామక విధానం వంటి అంశాలు ఇప్పుడు సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నాయి. ఈ పిటిషన్లపై వెలువడే తీర్పులు ఎన్నికల సంఘం స్వతంత్రత, జవాబుదారీతనానికి సంబంధించిన చర్చలో కీలకంగా మారనున్నాయి.

మోదీపై వ్యాఖ్యలు..

పరువు నష్టం కేసులో రాహుల్‌కు సుప్రీంలో తాత్కాలిక ఊరట

మొదటిపేజీ తరువాయి...

మధ్యంతర స్టే విధించింది. రాహుల్ పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం, ఫిర్యాదుదారుకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌తో కూడిన ధర్మానసం విచారణ చేపట్టింది. పరువునష్టం కేసును కొట్టివేయాలన్న రాహుల్ అభ్యర్థనను బాంబే హైకోర్టు గతంలో తిరస్కరించింది. ఈ ఉత్తర్వులను ఆయన సుప్రీంకోర్టులో సవాలు చేశారు. రాహుల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. తదుపరి విచారణ జరిగే వరకు కింది కోర్టు ప్రక్రియను నిలిపివేస్తూ ధర్మాసనం ఆదేశాలిచ్చింది. 2018 సెప్టెంబరులో రాజస్థాన్‌లో జరిగిన ఓ సభలో ప్రధాని మోదీని ఉద్దేశించి రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని బీజేపీ నేత మహేశ్ ముకుంచంద్ శ్రీశ్రిమాల్ ఫిర్యాదు చేశారు. 'చోరోంకే సర్దార్', 'కమాండర్ ఇన్ థీఫ్' వంటి పదాలతో ప్రధాని ప్రతిష్ఠకు భంగం కలిగించారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు బీజేపీ సభ్యుల గౌరవాన్ని కూడా దెబ్బతీశాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అధికారం అజమాయిషీకి కాదు

ప్రజలకు సాధికారత కల్పించాలి

మొదటిపేజీ తరువాయి...

రంగం కొత్త ఆర్థిక అవకాశాలకు మార్గం సుగమం చేస్తోందని తెలిపారు మోదీ.ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు: భారత్ ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు లాంటిదని అభివర్ణించిన మోదీ.. దేశంలో 100కు పైగా భాషలు, సుమారు 80 వేల వార్తాపత్రికలు, ప్రచురణలు, వెయ్యికి పైగాశాటిలైట్ టీవీఛానళ్లుఉన్నాయని తెలిపారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా అకౌంట్లలోనూ 50 కోట్ల మందికి భారతీయులు చురుగ్గా ఉంటున్నారని వివరించారు. వ్యక్తుల భిన్నాభిప్రా యాలను బహిరంగంగా చర్చించుకునేందుకు డిజిటల్ టెక్నాలజీ ఎంతగానో దోహదపడుతోందన్నారు.ప్రజల సాధికారతే లక్ష్యం: ప్రభుత్వానికి అధికారంఉన్న ప్పటికీ..అజమాయిషీ చెలాయించడం, ప్రజలను వ్యవస్థపై ఆధారపడేలా చేయడం దాని లక్ష్యం కాకూడదని మోదీ పేర్కొన్నారు. బదులుగా వారిని మరింత బలోపేతం చేసి, సాధికారత కల్పించి ఎదిగేలా చేయడానికి అది ఉపయోగ పడాలని.. ప్రస్తుతం భారత్ అదే మార్గంలో పయనిస్తోం దని తెలిపారు. ఈ క్రమంలో వదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారన్నఆయన..ఇది ప్రపంచం లోని అనేక దేశాల జనాభా కంటే ఎక్కువ అని పేర్కొన్నారు.

ఏజెన్సీలోని కానిస్టేబుల్ పోస్టుల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

కవిత డిమాండ్..!

మొదటిపేజీ తరువాయి...

కల్పించాలని కవిత పేర్కొన్నారు. అయితే, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఇటీవల జారీ చేసిన 2026 పోలీస్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్లో ఈ నిబంధనను అమలు చేయలేదని ఆమె ఆరోపించారు. దీనిపల్ల ఆదివాసీ, గిరిజన యువత కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. గతంలో 2015, 2018, 2022 సంవత్సరాల్లో విడుదలైన కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీ, గిరిజన యువతకు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తుచేశారు. కానీ, 2026 నోటిఫికేషన్లో ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ నిర్ణయంతో ఆసిఫాబాద్, నాగర్కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని గిరిజన యువత 400కు పైగా కానిస్టేబుల్ పోస్టులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. హోంమంత్రిత్వ శాఖను కూడా పర్యవేక్షిస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, 2026 కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్లో అవసరమైన సవరణలు చేసి ఆదివాసీ, గిరిజన యువతకు పూర్తి న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

విదేశీ శక్తులతో కలిసి కమ్యూనిస్టుల కుట్ర

మొదటిపేజీ తరువాయి...

పూర్తిగా దెబ్బతింది. దసరా, దీపావళి వంటి పండుగ సీజన్ లో చిన్న దుకాణదారులు సరుకులు తెచ్చుకోలేని దుస్థితిని కల్పించారు. కుట్రపూరితంగా ఢిల్లీ ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తూ వ్యాపారుల పొట్ట కొడుతున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తన స్థాయిని మరిచి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు ప్రజాస్వామ్య హక్కులను దుర్వినియోగం చేస్తూ దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నారని విమర్శించారు. తమకు అనుకూలంగా తీర్పులు రాలేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా గద్దె దిగమనడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడంలో తప్పులేదని, కానీ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేలా వ్యవహరించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

కరవు నివారణ కు ఫోర్ వాటర్స్ కాన్సెప్ట్

మర్రి శశిధర్ రెడ్డి

పేర్కొన్నారు. నాలుగు నీటి విధానంతో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. దివంగత నీటిపారుదల నిపుణుడు టి. హనుమంతరావు రూపొందించిన ఈ విధానాన్ని 2001లో తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో అమలు చేయగా మంచి ఫలితాలు వచ్చాయని వివరించారు. సంగారెడ్డి జిల్లా గొట్టిగారిపల్లి గ్రామం వరుస కరవులను తట్టుకుని మూడు పంటలకు నీటిని అందించిందని తెలిపారు. రాజస్థాన్‌లోనూ ఈ విధానాన్ని అమలు చేసినట్లు పేర్కొన్నారు. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, నేలకోత నివారణ, కరవు కాలంలోనూ నీటి లభ్యత ఈ విధానం ప్రధాన ప్రయోజనాలని వివరించారు. ప్రస్తుత అంచనాల ప్రకారం ఎకరాకు సుమారు రూ.15 వేల వ్యయంతో అమలు చేయవచ్చని తెలిపారు. దేశంలోని వర్షాధార భూముల్లో ఈ విధానాన్ని విస్తరించడం ద్వారా రైతులకు నీటి భద్రత కల్పించడంతో పాటు, కరవు సహాయక చర్యలపై ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించవచ్చని మర్రి శశిధర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో బీజేపీ అధికార ప్రతినిధి ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

మొదటిపేజీ తరువాయి...

కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ఈరోజు ప్రజా భవన్‌లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణ రావు గశ్రీ, ఎమ్మెల్యేలు ప్రేమసాగర్ రావు గంద్ర సత్యనారాయణ రావు తదితర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఈ సమావేశంలో పాల్గొని సింగరేణి కార్మికులకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.సింగరేణి లాభాల్లో కార్మికులకు 34 శాతం వాటాసింగరేణి సంస్థ సాధించిన లాభాల్లో కార్మికులకు వాటా ప్రకటించడం ద్వారా వారి శ్రమకు తగిన గుర్తింపు కల్పించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొత్తం రూ.1,754 కోట్ల లాభాల నేపథ్యంలో కార్మికులకు 34 శాతం వాటాను ప్రకటించారు. సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు లాభాల్లో వాటా అందించడం వారి కష్టానికి తగిన గౌరవాన్ని



అందించడమే కాకుండా, వారి కుటుంబాల ఆర్థిక భద్రతకు కూడా దోహదపడనుంది.సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సైతం ప్రభుత్వం శుభవార్త అందించింది. కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 బోనస్ ప్రకటించడం ద్వారా వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంది. సంస్థ అభివృద్ధిలో రెగ్యులర్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికుల పాత్ర కూడా కీలకమని గుర్తిస్తూ వారికి ప్రయోజనాలు కల్పించే దిశగా నిర్ణయాలు తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

కరెంట్, నీళ్లు ఇవ్వలేరు కానీ.. బుల్లెట్ ట్రైన్లు గురించి మాట్లాడుతున్నారు

: సబితా ఇంద్రారెడ్డి

మొదటిపేజీ తరువాయి...

ఇంకా అలైన్ మెంట్ ఖరారు చేయని బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపట్టడం పూర్తిగా చట్టవిరుద్ధమని ఆమె మండి పడ్డారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటనను ప్రస్తావిస్తూ, బుల్లెట్ ట్రైన్ రూట్ మ్యాప్ ఇంకా ఖరారు కాలేదని, అలాంటప్పుడు బహదూర్ గూడలో పోలీసుల రక్షణతో రైతుల భూములను ఎందుకు తీసుకున్నారని సబిత ప్రశ్నించారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాలను ప్రభుత్వం అనవసరంగా సేకరిస్తోందని, సీఎం రేవంత్ రెడ్డికి ఇంత భూదాహం ఎందుకో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను పంటలు వేయవద్దని సలహా ఇస్తోందని... కనీసం కరెంట్, సాగు, తాగునీరు కూడా అందించలేని దుస్థితిలో ఉందని ఆమె విమర్శించారు. మెట్రో లెండర్లు రద్దు చేసిన ప్రభుత్వం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. కొత్వాలూడ నుంచి కొడంగల్కు కొత్త రహదారి అవసరం ఏముందని నిలదీశారు. భూములు అమ్మి పాలన చేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు.నాదరూల్లోని ప్రభుత్వ



భూములను ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, భూసేకరణ ఒత్తిడితో కొడంగల్ నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇలాంటి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఆమె హితవు పలికారు.



సౌదీ అరేబియా విమానాశ్రయాలపై హౌతీ దాడులను ఖండించిన

పాకిస్థాన్

ఈ దాడుల్లో పాకిస్థానీయులు గాయపడటంతో సౌదీకి పూర్తి మద్దతు

మక్కా రక్షణ ఒప్పందం ప్రకారం సౌదీ భద్రతకు కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ

ఢిల్లీ,: సౌదీ అరేబియాలోని కీలక విమానాశ్రయాలపై హౌతీ తిరుగుబాటుదారులు జరిపిన దాడులను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల్లో తమ దేశ పౌరులు కూడా గాయపడటంతో, మక్కా ఉమ్మడి రక్షణ ఒప్పందం కింద సౌదీ భద్రతకు పూర్తి అండగా నిలుస్తామని స్పష్టం చేసింది. సౌదీలోని రియాద్, అభా నగరాల్లోని అంతర్జాతీయ విమానాశ్రయాలపై వారాంతంలో జరిగిన దాడుల్లో పలువురు మరణించగా, వందలాది మంది గాయపడ్డారు. వీరిలో ఆరుగురు పాకిస్థానీయులు కూడా ఉన్నట్లు ప్రభుత్వం ధ్రువీకరించింది. ఈ దాడులపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ సోమవారం తీవ్రంగా స్పందించారు. "సౌదీ అరేబియాపై ఎలాంటి దురాక్రమణనైనా సహించబోం. సౌదీ సోదరులకు అన్ని విధాలా అండగా నిలుస్తాం, వారికి పూర్తి సహకారం అందిస్తాం" అని ప్రధాని షరీఫ్ స్పష్టం చేశారు. పౌరులే లక్ష్యంగా దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ అన్నారు. పాకిస్థాన్, టర్కీ, సౌదీ అరేబి యా మధ్య కుదిరిన మక్కా ఉమ్మడి రక్షణ ఒప్పందం ప్రకారం ఈ మూడు దేశాలు పరస్పరం సైనికంగా సహకరించుకోవాల్సి ఉంది. అక్టోబర్ 5న రియాద్‌లో జరిగిన సమావేశంలో సౌదీలో బలగాలను వేగంగా మోహరించాలని నిర్ణయిం చారు. అయితే, పాకిస్థాన్, టర్కీల పాత్ర ప్రత్యక్ష యుద్ధంలో పాల్గొనడం కాదని, నిఘా, వైమానిక రక్షణ, సాంకేతిక సహకారం వంటి సహాయక చర్యలకే పరిమితమవుతుందని పాక్ రక్షణ మంత్రి గతంలోనే తెలిపారు.

సింగరేణి కార్మికులకు

దసరా ధమాకా

ఒక్కొక్కరికి రూ.1.53 లక్షల వరకు బోనస్!

- సింగరేణి పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులకు దసరా బోనస్

- కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చెల్లింపు

పర్మినెంట్ కార్మికులకు లాభాల్లో 34 శాతం వాటా

హైదరాబాద్: దసరా పండుగ వేళ సింగరేణి కార్మికులకు తీపి కబురు అందింది. సంస్థలో పనిచేస్తున్న శాశ్వత కార్మికులతో పాటు కాంట్రాక్టు వారికీ బోనస్ ప్రకటిం చారు. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున చెల్లించనున్నారు. మరోవైపు సంస్థ నికర లాభాల్లో 34 శాతం వాటాను పర్మినెంట్ కార్మికులకు పంపిణీ చేయనున్నారు. దీంతో సింగరేణి కార్మికుల ఇళ్లలో పండుగ సందడి నెలకొంది. సింగరేణి సాధించిన నికర లాభాల్లో 34 శాతాన్ని పర్మినెంట్ కార్మికులకు బోనస్‌గా అందించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు అర్హులైన ప్రతి కార్మికుడికి గరిష్ఠంగా రూ.1,53,913 వరకు అందనుంది. పండుగకు ముందే ఈ మొత్తాన్ని కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు యాజమాన్యం వెల్లడిం చింది. గతేడాది తరహాలోనే ఈసారి కూడా కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించనున్నారు. ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున చెల్లించనున్నారు. దీంతో సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కుటుంబాల్లోనూ దసరా ఆనందం నిండనుంది. బొగ్గు గనుల్లో రేయింబవళ్లు శ్రమిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్న కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నా మని యాజమాన్యం పేర్కొంది. పండుగ వేళ బోనస్ ప్రకటనతో కార్మికుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

గ్రామీణ రహదారుల వెంట ముళ్లపొదలు

పొంచి ఉన్న ప్రమాదం!

- మలుపుల వద్ద కనిపించని రహదారులు
- వాహనదారులకు తప్పని ఇబ్బందులు
- ట్రాక్టర్లు ఉన్నా తొలగింపుపై నిర్లక్ష్యం
- చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి



కారేపల్లి, అక్టోబర్ 13 : కారేపల్లి గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల పొడవునా ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నారు. రహదారులకు ఇరువైపులా పెరిగిన పొదలు రోడ్లపైకి విస్తరించడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యంగా మూల మలుపుల వద్ద పొదలు అడ్డుగా ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే ప్రమాదం పొంచి ఉంది. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, ఇతర వాహనాల డ్రైవర్లు రాకపోకల సమయంలో అప్రమత్తంగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో ఈ సమస్య మరింత ఇబ్బందికరంగా మారుతోందని గ్రామస్తులు చెబుతున్నారు.ట్రాక్టర్లు ఉన్నా పట్టించుకోరా?: ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ అందుబాటులో ఉన్నప్పటికీ రహదారుల వెంట పెరిగిన ముళ్లపొదలను తొలగించేందుకు చర్యలు చేపట్టకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు రహదారుల పక్కన పెరిగిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, ముళ్లపొదలను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన అవసరం ఉందని అంటున్నారు. చిన్నపాటి నిర్వహణ పనులపై దృష్టి సారిస్తే రహదారులపై ప్రయాణం సురక్షితంగా ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. ప్రమాదాలు జరగకముందే స్పందించాలి: రహదారుల వెంట పొదలు పెరిగి దారులు ఇరుకుగా మారుతున్నా సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే నివారణ చర్యలు చేపట్టడం మంచిదని సూచిస్తున్నారు. గ్రామీణ రహదారుల వెంట ఉన్న ముళ్లపొదలను తొలగించి, ముఖ్యంగా మూలమలుపుల వద్ద రహదారి స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, ట్రాక్టర్లను వినియోగించి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

సిర్పూర్ (యూ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలకు ప్రశంసలు

వైద్య బృందం పనితీరును అభినందించిన సాంకేతిక భాగస్వామ్య సంస్థ ప్రతినిధి



జననినాదం,సిర్పూర్(యు), అక్టోబర్ 13: గిరిజన ప్రాంతాల్లో మాతా శిశు ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందిస్తున్న సిర్పూర్ (యు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరును ర్యెగో సంస్థ సాంకేతిక నలహాదారు డాక్టర్ రాకేష్ అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారిక ప్రతినిధి బృందంలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన సిర్పూర్(యు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అయన ప్రత్యేకంగా నందర్శించారు.గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవల అందుబాటు, క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు, మాతా శిశు సంరక్షణ సేవల నిర్వహణ తీరును పరిశీలించేందుకు ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వైద్య సేవలు, ప్రసవాల నిర్వహణ, అత్యవసర వైద్య సేవలపై ఆరా తీశారు.ఒకే రోజులో గత రికార్డులను అధిగమించేలా పలు ప్రసవాలను విజయవంతంగా నిర్వహించడంతోపాటు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన గర్భిణులకు సైతం అత్యవసర వైద్య సేవలు అందించడం పట్ల డాక్టర్ రాకేష్ హర్షం వ్యక్తం చేశారు. పరిమిత వనరులతోనూ గిరిజన ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందం చేస్తున్న కృషిని అభినందించారు.వైద్య బృందానికి ప్రత్యేక అభినందనపర్యటనలో భాగంగా వైద్య సిబ్బందితో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ఆరోగ్య సేవల నిర్వహణ, క్షేత్రస్థాయి సమస్యలు, మాతా శిశు సంరక్షణలో అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా వైద్య బృందం అంకితభావాన్ని ప్రశంసిస్తూ డాక్టర్ రాకేష్ తాను రచించిన ‘‘దీవుల నుంచి వినిపించే ప్రతిధ్వనులు భారతదేశపు తొలి క్షయవ్యాధి రహిత దీవుల అంతరంగం’’ అనే పుస్తకాన్ని డాక్టర్ ఉదయ్ కిరణ్‌కు తన స్వహస్తాలతో నంతకం చేసి బహూకరించారు.గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో సిర్పూర్ (యు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది



చూపుతున్న నిబద్ధతకు ఈ పర్యటన గుర్తింపుగా నిలిచింది. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు వైద్యసిబ్బంది హెల్త్ అసిస్టెంట్ నీలకంఠ,శివనంద్ద,కవితా, ఎల్‌టి దివ్య లుపాల్గోన్నారు.

ఓట్ల చోరీకి వ్యతిరేకంగా పోరాటం

ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఉమ్మడి జిల్లా నాయకులు

జిల్లాలో నిరసనలపై సీఎంకు వివరణ



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే బొజ్జు పటేల్, మంచిర్యాల డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్‌నాయక్ తదితరులతో కలిసి ఆమె ఈ భేటీలో పాల్గొన్నారు.ఢిల్లీలో ర్యాలీ వివరాల వెల్లడి ఢిల్లీలో సోమవారం ఓట్ల చోరీకి వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క.. ఆ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లకు వివరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓట్ల చోరీకి వ్యతిరేకంగా చేపట్టిన కార్యక్రమాల గురించి చర్చించారు.జిల్లాలో నిరసనలపై వివరణ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాల వివరాలను సుగుణక్క ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ శ్రేణుల భాగస్వామ్యం, ప్రజల స్పందన తదితర అంశాలను వివరించారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 13: గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీకి నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన స్థల సేకరణపై మండల తహసిల్దార్, అధికారులతో సమీక్షించి స్థల సమస్యను పరిష్కరించారు. గ్రామంలో నిర్మించిన కల్వర్టును, అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక నదుపాయాల అభివృద్ధి, వచ్చదనం పెంపొందించడం, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు.ఈ పర్యటనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రేణుకుంట్ల మహేందర్, మండల పంచాయతీ అధికారి కృష్ణవేణి, సర్పంచులు దాడి నగేష్, వంగ రాములు, సాగర్ల లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలుకు పకడ్బంది ఏర్పాట్లు

రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి


కలెక్టర్ కె. హరిత



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13: పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. 2026--27 పత్తి సీజన్‌కు సంబంధించి మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, సీసీఐ అధికారులతో కొనుగోలు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3.77 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా, సుమారు 26.44 లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తికి క్వింటాల్‌కు రూ.8,667 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.భద్రతా చర్యలు తప్పనిసరిజిన్నింగ్ మిల్లుల యజమానులు మిల్లుల్లో అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరాకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అగ్నిమాపక శాఖ అధికారులు మిల్లులను తనిఖీ చేసి అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తూనికలు, కొలతల శాఖ అధికారులు తూకం యంత్రాలను తనిఖీ చేసి, వాటి పనితీరుపై స్పష్టమైన నివేదికలు సమర్పించాలని తెలిపారు.కిసాన్ కపాస్ యాప్‌లో స్లాట్ బుకింగ్‌రైతులు కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని పత్తిని విక్రయించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల పత్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ఈ క్రమంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. మార్కెటింగ్, వ్యవసాయ, విద్యుత్, రవాణా, అగ్నిమాపక, తూనికలు, కొలతల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, మార్కెటింగ్ ఏడీ అశ్వక్ అహ్మద్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, విద్యుత్ శాఖ ఎస్ఈ ఉత్తమ్ జాడే, సంబంధిత శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, సీసీఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

15న జానకాపూర్‌లో కిసాన్ మేళా

కలెక్టర్ కె.హరిత



జననినాదం,జానకాపూర్, ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13: రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 15న కిసాన్ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్, ఆత్మ చైర్మన్ కె.హరిత తెలిపారు. జన్మా పూర్ ప్రేమల గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.మేళాలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతలు, నూతన సాగు విధానాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రైతులకు అందుబాటులో ఉన్న సేవలపై అధికారులు వివరించనున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు తగిన సూచనలు అందించడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అవగాహన కల్పించనున్నారు.వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, మార్కెటింగ్, సహకార, పౌరసరఫరాలు, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొని తమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, అందిస్తున్న సేవలను వివరించనున్నారు. రైతులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు హాజరై మేళాను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

పోలీసులపై దాడి.. 20 మంది అరెస్టు

గంజాయి కేసు నేపథ్యంలో దాడి ఘటన .....నిందితుల జాబితాలో సర్పంచ్, పటేల్, మాజీ ఎంపీటీసీ

ఇతరుల పాత్రపైనా పోలీసుల దర్యాప్తు



జననినాదం,ఆదిలాబాద్ 13: నేర నియంత్రణలో భాగంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దాడికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా పోలీసు యంత్రాంగం స్పష్టం చేసింది. సిరికొండ మండలం వాయిపేట్ గ్రామంలో పోలీసులపై దాడి చేసి, వారిని నిర్బంధించి, ప్రభుత్వ వాహనాన్ని ధ్వంసం చేసిన ఘటనలో 20 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. అరెస్టయిన వారిలో గ్రామ సర్పంచి, పటేల్, మాజీ ఎంపీటీసీ ఉండటం గమనార్హం.

గంజాయి కేసు దర్యాప్తులో ఘటన...

అక్టోబరు 10న గంజాయి కేసు దర్యాప్తులో భాగంగా ఇచోడా సీఐ సీహెచ్. రమేష్, కానిస్టేబుల్ బత్తుల శివప్రసాద్‌తోపాటు మరో ముగ్గురు సిబ్బంది ప్రభుత్వ వాహనంలో బంగారుపేట గ్రామానికి వెళ్లారు. గంజాయి కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన నేపథ్యంలో కొందరు వ్యక్తులు గుంపుగా ఏర్పడి పోలీసులపై దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం...

పోలీసులపై కర్రలతో దాడి చేయడంతోపాటు వాహనంపై రాళ్లు రువ్వినట్లు పోలీసులు తెలిపారు. సిబ్బందిని బలవంతంగా సర్పంచి ఇంటికి తీసుకెళ్లి నిర్బంధించినట్లు పేర్కొన్నారు. పోలీసులను చంపుతామని బెదిరించడంతోపాటు ప్రభుత్వ వాహనం, ఫోన్‌ను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. మరో సెల్‌ఫోన్, కేసుకు సంబంధించిన సీడీ ఫైల్‌ను అపహరించినట్లు తెలిపారు.

ఐదుగురు సిబ్బందికి గాయాలు...

ఈ దాడిలో కానిస్టేబుల్ శివప్రసాద్ ఎడమ చేతి ఎముక విరిగింది. సీఐ రమేష్, ఏఎస్సై రాథోడ్ బలిరామ్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ భీంరావు, ఏఆర్ కానిస్టేబుల్ గంగారాం గాయపడ్డారు. బాధిత కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు సిరికొండ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబరు 92/2026 కింద కేసు నమోదు చేశారు.

రెండు రోజుల్లో 20 మంది అరెస్టు...

ఈ ఘటనకు సంబంధించి సోమవారం ఏడుగురిని, మంగళవారం మరో 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో సర్పంచి చిక్రం రాము, పటేల్ పెందూర్ బాదు పటేల్ అలియాస్ బదిరావు, మాజీ ఎంపీటీసీ పెందూర్ మారుతితోపాటు మరో 17 మంది ఉన్నారు. మొదటి ఏడుగురిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించగా, మిగిలిన 13 మందిని మంగళవారం న్యాయస్థానంలో హాజరుపరిచారు.

ఇతరుల పాత్రపైనా ఆరా...

విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేయడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఘటనలో పాల్గొన్న ఇతరుల పాత్రపైనా దర్యాప్తు కొనసాగుతోందని, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే పాల్గొన్నారు.

ఆపదలో అండగా.. ఆనందంలో తోడుగా..!

భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం

అనిల్ అన్న యువ సైన్యం వ్యవస్థాపకుడు జువ్వాజీ అనిల్ గౌడ్



జననినాదం,తిర్యాణి 13: నిరుపేదలకు అండగా నిలుస్తూ, ప్రజల కష్టనుఖాల్లో పాలుపంచుకుంటామని అనిల్ అన్న యువ సైన్యం వ్యవస్థాపకుడు జువ్వాజీ అనిల్ గౌడ్ తెలిపారు. తిర్యాణి మండలం నాయకపుగూడ పంచాయతీ పరిధిలోని పెరికపల్లిలో యువ సైన్యం ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం, నిరుపేదలకు అండగా నిలవడం, యువతను ప్రోత్సహించడం తమ యువ సైన్యం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కరోనా సమయంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని, క్రీడాకారులకు క్రీడా సామగ్రితోపాటు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎదుల సుమలత శ్రీనివాస్, ఉపసర్పంచ్ పవన్ నంద, వార్డు సభ్యులు గుండం కిష్టయ్య, ముతే విజయలక్ష్మి, కాటనేని విమల, పెరుమాండ్ల వెంకటేశం గౌడ్, పున్నం కుమార్, చుంచు భీమయ్య, చుంచు చంద్రమౌళి, అంకతి శ్రవణ్, కనగంటి విజయ్, అంకతి వెంకటేశం, బుద్దె చిన్నయ్య, వనపర్తి అరుణ్, తాళ్ల తిరుపతి, కనగంటి రాజలింగు, పెట్టం రాజలింగు, చుంచు నందయ్య, చుంచు శ్రీహరి, ఏలిగతి వెంకటేష్, గోవిందుల మల్లేష్, గోవిందుల బాబు, దురశెట్టి సతీష్, చుంచు తిరుపతి, చుంచు లింగమూర్తి, కిన్నెరా కార్తీక్, కోర్వి రాహుల్, బియ్యల శేషి కుమార్, కోటయ్య, కార్కూరి బాపు, తాళ్ల సాయి రామ్‌తో పాటు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ-సర్వే

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 13: భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు భూముల హద్దులను పక్కాగా నిర్ధారించి, భూ రికార్డులలో పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండలం కోనంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు మండల తహసిల్దార్ మల్లికార్జున్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే లో భాగంగా జిల్లాలోని ప్రతి మండలంలో తొలి విడతగా 2 గ్రామాలను ఎంపిక చేసి ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాత భూ రికార్డులలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూముల విస్తీర్ణం, హద్దులు, యాజమాన్య వివరాలకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సందర్భాలలో వాస్తవంగా ఉన్న భూమి కంటే రికార్డులలో ఎక్కువ విస్తీర్ణం నమోదవడం, భూమి ఎక్కువగా ఉన్నప్పటికీ రికార్డులలో తక్కువగా నమోదవడం, భూ ఆక్రమణలు, హద్దుల వివాదాలు, గ్రామాల సరిహద్దులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని. రీ-సర్వే ద్వారా ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో కొలిచి, హద్దులను సాంకేతిక పరికరాల సహాయంతో వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి సంబంధిత రికార్డులు, మ్యాపులను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల సరిహద్దులలో ప్రభుత్వ భూములు, ఇతర భూముల ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రీ-సర్వే నిర్వహించే తేదీకి సంబంధించి భూయజమానులకు ముందుగానే నోటీసులు అందజేయడం జరుగుతుందని, భూముల కొలతలు నిర్వహించే తేదీకి కనీసం వారం రోజుల ముందే సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీన భూయజమానులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని, వాస్తవ హద్దులను సర్వే సిబ్బందికి చూపించి, రికార్డులలో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలతో మ్యాపులు రూపొందిస్తామని, భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు సంబంధిత రికార్డులు, మ్యాపుల ఆధారంగా భూమి బదిలీ వివరాలను నమోదు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా భూముల హద్దుల విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించడంతో పాటు, భూముల యాజమాన్య వివరాలను స్పష్టంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. భూముల రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా మారుతుందని తెలిపారు. భూయజమానుల సహకారం ఉంటే నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేసి, సంబంధిత మ్యాపులను సిద్ధం చేయడంతో పాటు, నిబంధనల ప్రకారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని నెన్నెల మండలంలోని 2 గ్రామాలలో, తాండూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో రీ-సర్వే నిర్వహించగా, సుమారు 95 శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యాయని, వారసత్వంగా వచ్చిన భూముల పంపకం, కుటుంబ సభ్యుల మధ్య భూముల వాటాల విషయంలో ఒప్పందాలు లేకపోవడం వంటి కొన్ని సమస్యలు మినహా, అనేక భూ వివాదాలను పరిష్కరించేందుకు రీ-సర్వే దోహదపడిందని తెలిపారు.అంతకుముందు మండల కేంద్రంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గోదావరి పుష్కర ఘాట్ పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని సోమనపల్లి లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

సీఈవో లక్ష్మీనారాయణ



జననినాదం,జైనూర్ 13: ప్రభుత్వ పథకాల కింద చేపట్టిన పనుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డులను సక్రమంగా వెరిఫికేషన్ చేయాలని సీఈవో లక్ష్మీనారాయణ తెలిపారు. వి.బి.జి. రామ్‌జీ పథకానికి సంబంధించి పవర్‌గూడ గ్రామంలో చేపట్టిన పనుల వివరాల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పనులకు సంబంధించిన వివరాలను తనిఖీ చేసి, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించారు. పథకం పనుల వివరాలు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను అధికారులు సమన్వయంతో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపీఓ శశికుమార్, ఏపీవో నగేష్, పంచాయతీ కార్యదర్శి ఎం.కిషోర్, పవర్‌గూడ సర్పంచ్ తొడసం రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉత్తమ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

ఎమ్మెల్యే కోవా లక్ష్మి

99 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



జననినాదం, జైనూర్ 13: పేద కుటుంబాలకు ఆడపిల్లల వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కోవా లక్ష్మి అన్నారు. జైనూర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 99 మంది లబ్ధిదారులకు ఆమె, ఏఎంసీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథరావుతో కలిసి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద కుటుంబాలకు వివాహ ఖర్చులు భారంగా మారకుండా ఆర్థిక సాయం అందించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థిక అవసరాలకు వినియోగించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ (యు) తహసీల్దార్ ఎండీ జమీర్, ఎంపీడీవో రవీందర్, జైనూర్ తహసీల్దార్ ఆడ బీర్షా, ఎంపీడీవో కృష్ణవేణి, గ్రామ సర్పంచులు, జైనూర్ సర్పంచు కోపడప ప్రకాష్,సిర్పూర్(యు) సర్పంచు ఆత్రం ఓంప్రకాష్,నంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జనగణనపై అవగాహనతో విధులు నిర్వహించాలి

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ కె.హరిత



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13: జనాభా గణన రెండో విడత కార్యక్రమాన్ని సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కె.హరిత అధికారులకు సూచించారు. మరోవైపు, సిర్పూర్--కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఈ నెల 16 నుంచి నవంబరు 5 వరకు నిర్వహించనున్న లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం లో మంగళవారం జనాభా గణన రెండో విడతపై జిల్లా, డివిజన్ స్థాయి ఛార్జి అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. జనగణన ప్రక్రియలోని ప్రతి అంశంపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మాస్టర్ ట్రైనర్లు వివరించే అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. తొలి విడతలో చేపట్టిన గృహ గణనను పకడ్బందీగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో రెండో విడత జనగణనను సమన్వయంతో విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి గురవయ్య, మాస్టర్ ట్రైనర్ ఉషన్న, జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్వర్, ఛార్జి అధికారులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలి

ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 257వ లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ ప్రాజెక్టు ద్వారా వివిధ వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు, వైద్యుల సంప్రదింపులు, అవసరమైన శస్త్రచికిత్సలు అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

సీత వైద్య సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ నెల 16 నుంచి 21 వరకు కంటి పరీక్షలు, ఓపీ సేవలు, 17 నుంచి 22 వరకు కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తారు. 22 నుంచి 27 వరకు చెవి వైద్య పరీక్షలు, ఓపీ సేవలు, 23 నుంచి 28 వరకు శస్త్రచికిత్సలు ఉంటాయి. 28 నుంచి 31 వరకు ఆర్థోపెడిక్ వైద్య పరీక్షలు, ఓపీ సేవలు, 29 నుంచి నవంబరు 1 వరకు శస్త్రచికిత్సలు నిర్వహిస్తారు. ఇదే సమయంలో 28 నుంచి 31 వరకు చీలిక పెదవులు, కాలిన గాయాల అనంతర సమస్యలకు సంబంధించి ప్లాస్టిక్ సర్జరీ పరీక్షలు, 29 నుంచి నవంబరు 1 వరకు శస్త్రచికిత్సలు చేపడతారు. నవంబరు 1 నుంచి 5 వరకు దంత వైద్య పరీక్షలు, సేవలు అందిస్తారు. ఈ నెల 16 నుంచి 21 వరకు మహిళలకు గర్భాశయ సంబంధిత సమస్యలు, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, పాప్ స్మియర్ స్క్రీనింగ్ సేవలు అందుబాటులో ఉంటాయి.
సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు నిర్ణీత తేదీల్లో ఆధార్ లేదా ఇతర గుర్తింపు కార్డులతో శిబిరానికి హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో చేరే రోగితో పాటు ఒక్క సహాయకుడికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 7039673973 నంబరులో సంప్రదించాలని పేర్కొన్నారు.

లింగాపూర్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలి



జననినాదం,లింగాపూర్ 13: మండలంలోని 14 గ్రామపంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రజాప్రతినిధులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా డీఆర్‌డీఏ పీడీ బానోత్ దాత్తారానికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీబీజీ రామ్‌జీ పథకం కింద మండలంలోని 14 గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని పీడీ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు సమగ్ర అభివృద్ధికి నిధులు దోహదపడతాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల ఆర్థిక పురోగతి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పన తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ప్రజాప్రతినిధుల వినతిపై డీఆర్‌డీఏ పీడీ బానోత్ దాత్తారం సానుకూలంగా స్పందించారు. మండల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు సాధ్యమైనంత త్వరగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

కూలీల సంఖ్య పెంచాలి.. పనుల పురోగతిని వేగవంతం చేయాలి!

కెరమెరి ఎంపీడీవో కార్యాలయంలో వీబీజీఆర్ఏఎం పనులపై సమీక్ష....కూలీల హాజరు పెంపు, పనుల లక్ష్యసాధనకు సిబ్బందికి సూచన ..... మండల ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ





జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి అక్టోబర్ 13: వీబీజీఆర్ఏఎ పథకం అమలులో భాగంగా కూలీల సంఖ్యను పెంచడంతోపాటు పనుల పురోగతిని మరింత మెరుగుపరచాలని జడ్పీ సీఈవో అధికారులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం కెరమెరి ఎంపీడీవో కార్యాలయంలో వీబీజీఆర్ఏఎం పథకం అమలు, పనుల పురోగతిపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా పథకం కింద చేపడుతున్న పనులు, కూలీల హాజరు, పనుల లక్ష్యాల సాధన తదితర అంశాలపై సమీక్షించారు.

కూలీల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు

గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పనులు కల్పించే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని స్పెషల్ ఆఫీసర్ సూచించారు. కూలీల సంఖ్య పెరిగేలా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామాల్లో కూలీలకు అందుబాటులో ఉన్న పనుల వివరాలను తెలియజేస్తూ, ఎక్కువ మంది కూలీలు పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పథకం అమలులో నిర్లక్ష్యం వహించకుండా, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ

వీబీజీఆర్ఏఎం కింద చేపడుతున్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జడ్పీ సీఈఓ సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల అమలు తీరును పరిశీలిస్తూ, ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పనుల నిర్వహణలో వేగం పెంచడంతోపాటు, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు.
అధికారుల సమన్వయంతో లక్ష్యాల సాధనపథకం అమలులో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పెషల్ ఆఫీసర్ ఆదేశించారు. గ్రామాల వారీగా పనుల పురోగతిని సమీక్షిస్తూ, కూలీల సంఖ్యను పెంచేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. పథకం ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ పథకం అమలుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూపరిండెంట్ సుధాకర్ ఏపీఓ మల్లయ్య, ఈసీ అఖ్యానాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.
ఫామ్‌పాండ్ పనులను పరిశీలించిన అధికారులుపరిశీలించారు.

జననినాదం, సిర్పూర్(యు) 13: మండలంలోని నేట్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఫామ్‌పాండ్ నిర్మాణ పనులను జెడ్పీ సీఈఓ,లక్ష్మీనారాయణ ఎంపీడీఓ రవిందర్‌లు మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఏపీఓ, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

చేవెళ్ల డిక్లరేషన్‌లోని 12 హామీలను వెంటనే అమలు చేయాలి..

ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహాల్కర్ డిమాండ్



జననినాదం,వాంకిడి/ఆసిఫాబాద్, అక్టోబర్ 13: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఎస్సీ, ఎస్టీలకు చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన 12 హామీలను తక్షణమే అమలు చేయాలని ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహాల్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం వాంకిడి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించడం లేదని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ప్రకటించిన హామీలను అమలు చేసి ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో పేర్కొన్న హామీల ప్రకారం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ కార్పొరేషన్ నిధులను ఎస్సీల సంక్షేమానికే వినియోగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద అర్హులైన ఎస్సీలకు స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి రూ. 12 లక్షలు మంజూరు చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, అంబేద్కర్ భవనం ఏర్పాటు చేయాలని, ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసులతో సమానంగా ఎస్సీలకు హక్కులు కల్పించాలని పేర్కొన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతోపాటు విద్య, వైద్యం, న్యాయ సేవలను ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సీలకు రిజర్వేషన్లను 18 శాతానికి పెంచాలని, జనాభా ప్రాతిపదికన ఆయా వర్గాలకు తగిన వాటా కల్పించాలని అన్నారు. భూమిలేని నిరుపేద ఎస్సీ కుటుంబాలకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వాటి అమలుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆర్‌పీఐ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గం శ్యామ్‌రావు, సమతా సైనిక దళ్ జిల్లా ఇన్‌చార్జి విజయ్, జిల్లా ఆర్గనైజర్ రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ అధ్యక్షుడు శ్యామ్‌రావు, బౌద్ధ ఉపాసకులు ప్రకాష్, పాండు, నూతన్, వెంకటి, బుద్ధాజీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన

పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



గన్నవరవరం13: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 14, 15 తేదీల్లో విజయవాడలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడుతో కలిసి రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పర్యటనకు సంబంధించి వివిధ శాఖలకు కేటాయించిన విధులను, ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్ల పురోగతిని ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రపతి పర్యటన సందర్భంగా విమానాశ్రయంలో రాకపోకలకు సంబంధించి ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన భద్రతా ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటించాలని, అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రపతి పర్యటన సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, విధుల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, విమానాశ్రయ సిఎస్ఓ కే ధర్మేంద్ర, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ కె లక్ష్మీకాంతరెడ్డి, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్--2026 ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 13: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ ఓటర్ల నుండి ధ్రువపత్రాల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ 2026 హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎన్నికల సంబంధిత పనులలో ఎలాంటి జాప్యం జరగకుండా బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని తెలిపారు. మండలంలోని దేవాపూర్ గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, పంచాయతీ రికార్డులు, ఇతర పరిపాలనా అంశాలను పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు, గ్రామపంచాయతీ పరిధిలోని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎస్ఐఆర్ - 2026 ప్రక్రియలో భాగంగా బిఎల్ఓలు సేకరించిన ఎస్ఐఆర్ ఫారాలను క్షుణ్ణంగా ధ్రువీకరించి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫారాల పరిశీలన, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ-పంచాయతీ పోర్టల్ ద్వారా నిరుద్యోగ యువత నమోదు కోసం అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం ధ్రువీకరించి, అర్హులైన వారికి సంబంధిత సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వన్నుల వనూళ్లను లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టాలని, పంచాయతీ ఆదాయ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, గ్రామ అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల సమీకరణపై దృష్టి సారించాలని తెలిపారు. పశు వైద్యశాల సందర్శించి అందిస్తున్న సేవలను పరిశీలించారు. పశుపోషకులకు అవసరమైన పశువైద్య సేవలు సకాలంలో అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న వి.ఓ. నూతన భవనాలను పరిశీలించి, నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ పర్యటనలో మండల తహసిల్దార్ సునీల్ పాండే, దేవాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ సిడాం రాందాస్, గ్రామ పంచాయతీ అధికారులు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల ఐక్యతకు ప్రతీక జెండా

ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్‌రావు మొకాశి

గాంధారి ఖిల్లా మసెమ్మల్ ఆవన దసరా జెండా ఆవిష్కరణ



జననినాదం, గుడిహత్నూర్ 13: ఆదివాసీల ఐక్యత, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలకు జెండా ప్రతీకగా నిలుస్తుందని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్‌రావు మొకాశి అన్నారు. గుడిహత్నూర్ మండలంలోని మనుపూర్ సమీపంలో ఉట్నూర్ రోడ్డుపక్కన ఉన్న ఆదివాసి విజ్ఞాన కేంద్రం ఆవరణలో మంగళవారం గాంధారి ఖిల్లా మసెమ్మల్ ఆవన దసరా జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల నాలుగు సగాల ఐక్యతను చాటిచెప్పేలా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గాంధారి ఖిల్లా మసెమ్మల్ తల్లి ఆశీస్సులతో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ బిడ్డల అభ్యున్నతికి ఆదివాసి విజ్ఞాన కేంద్రం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన్కపూర్ రాయి సెంటర్ సార్మేడి పేందోర్ జైరాం, ఉప మేడి అత్రం భీంరావు, ఉమ్రి రాయి సెంటర్ ఉప సార్మేడి మేస్రం జంగు, ఏఈడబ్ల్యూసీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి కోవ నాగోరావు, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేందోర్ జలపత్, ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాయిసిడం జంగు పటేల్, ఇచ్చోడ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుడ్మేత జంగు, మన్కపూర్ సర్పంచి కోవ భగవాన్, మడవి ముకుండ్‌రావు, ఉప సర్పంచి సేడ్మకి కృష్ణ, రగపూర్ సర్పంచి మమతా-లక్ష్మణ్, గర్కంపేట ఉప సర్పంచి పర్చకి భీంరావు, తోషం మాజీ సర్పంచి సోయం దుర్గు, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు మేస్రం మోహన్, ఆదివాసి విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కోట్నాక గణేశ్, ఆదివాసి విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు మర్సకోల నగేశ్, కుంరం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భద్రతా సూచనలు పాటించాలి

డీఈ, సాంకేతిక, భద్రతాధికారి వి. సుధాకర్

ప్రజాబాటలో భద్రతా ప్రతిజ్ఞ



జననినాదం, సిర్పూర్(యు) 13: విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని డీఈ, సాంకేతిక, భద్రతాధికారి వి. సుధాకర్ అన్నారు. మంగళవారం సిర్పూర్(యు) పట్టణంలో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ప్రజలకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది, వినియోగదారులతో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. విద్యుత్ వినియోగంలో నిర్లక్ష్యం వహించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ ఆర్. సాయి కృష్ణ, విద్యుత్ శాఖ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మిక గర్జన సభను విజయవంతం చేయాలి.

టిబిజిఎస్ నాయకుడు మేడిపల్లి సంపత్



జననినాదం,భ్యాతనపల్లి,అక్టోబర్ 13: మందమర్రి టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ నెల 14వ తేదీన గోదావరిఖనిలో నిర్వహించనున్న సింగరేణి కార్మిక గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మందమర్రి పట్టణ బీఆర్ఎస్ పార్టీ, టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు భారీ ఎత్తున కదలి రావాలన్నారు. ఈ సభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్న సందర్భంగా, పెద్దపల్లి మాజీ ఎంపీ, బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించా మన్నారు. ఈ సందర్భంగా మందమర్రి పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, టీబీజీకేఎస్ యూనియన్‌కు చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్మికులు భారీ సంఖ్యలో గోదావరిఖనికి తరలివచ్చి సింగరేణి కార్మిక గర్జన సభను విజయవంతం చేయాలని సంపత్ పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన కార్యక్రమాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ , బీఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల సీనియర్ నాయకులు, టీబీజీకేఎస్ యూనియన్ ఏరియా సెంట్రల్ నాయకులు, అన్ని గనుల ఫిట్ కార్యదర్శులు, వివిధ విభాగాల నాయకులు, యువ నాయకులు తదితరులు. పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.

మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ





జననినాదం భ్యాతనపల్లి అక్టోబర్ 13: కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాలు అనుసారం సింగరేణి యాజమాన్య సూచనల మేరకు సింగరేణి సంస్థ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమం-6 లో భాగంగా మందమర్రి ఏరియాలోని కేకే-2 బంగ్లా ప్రాంగణంలో శ్రమదానం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జీఎం ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు, కేకే-2 బంగ్లాస్ ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలు, ముండ్ల పొదలను తొలగించడంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితాలు, ఎండిన ఆకులు ఇతర చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. జీఎం స్వయంగా చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేస్తూ ఉద్యోగులకు, అధికారులకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ ?పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత. భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మనమందరం కృషి చేయాలి. అని అన్నారు. రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతగా తగ్గించడం, వ్యర్థాలను సక్రమంగా పారవేయడం ఎలక్ట్రానిక్ వ్యర్థాల ఈ వేస్ట్ ను శాస్త్రీయ పద్ధతిలో తొలగించడం చాలా అవసరం. అలాగే మందమర్రి ఏరియాలోని అన్ని గనులు డిపార్ట్‌మెంట్లు, కార్యాలయాలు నివాస ప్రాంతాల్లో ఈ ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 31 నాటికి మందమర్రి ఏరియాలోని అన్ని ప్రాంతాలను పర్యావరణ హితంగా ప్రజలతో స్నేహపూర్వకంగా మెదిలి చైతన్యపరచి తీర్చిదిద్దాలని, పాత రికార్డుల తొలగింపు స్క్రాప్ పారవేత పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈశకార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం. బాలాజీ భగవతి జ, డి జి ఎం ఐ ఈ డికిరణ్ కుమార్, ఏ ఎస్ ఓ, మురళి, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి, ఫారెస్ట్ అధికారి నవీన్, డీజీఎం సివిల్మదీనా భాష, పర్చేస్ అధికారి బాబు, ఐ టీ డీవై మేనేజర్ రవి, సీనియర్ పిఓ సురేందర్ మందమర్రి ఏరియా వివిధ విభాగాల అధికారులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కామ్రేడ్ గుండా మల్లేష్‌కు ఘన నివాళులు



జననినాదం,క్యాతనపల్లి అక్టోబర్ 13: అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ 6వ వర్ధంతి సందర్భంగా మందమర్రి పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వనం సత్యనారాయణ సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్ మాట్లాడుతూ కామ్రేడ్ గుండా మల్లేష్ తన జీవితాన్ని పేదలకు కార్మికుల. కర్షకుల అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం అంకితం చేసిన గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు. ఎర్రజెండా ఆశయాల కోసం, శ్రమజీవుల విముక్తి కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం, పేద ప్రజలకు న్యాయం జరిగే వరకు నిరంతరం పోరాడటమే కామ్రేడ్ గుండా మల్లేష్‌కు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. నేటి సమాజంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, కార్మికుల సమస్యలు, పేదల కష్టాలపై వామపక్ష శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఆర్ వెంకన్న ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంటోనీ దినేష్ ఎండి రసూల్ జక్కన బోయిన సమేందర్ హమాలి సంఘం నాయకులు. డి. సంపత్ సాగే పోశం పూరెల్ల శ్రీనివాస్ ఆవుల కుమార్ పూరెల్ల మహేష్ దామరకుంట రాజేష్ తదితరులు పాల్గొన్నారు

ట్రాక్టర్ల దొంగ ముఠా అరెస్టు

రాయచోటి 13: అన్నమయ్య జిల్లాలో చాకచక్యంగా ట్రాక్టర్లను దొంగతనాలు చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం సంబేపల్లి పోలీసులు ఈ ముఠా గుట్టురట్టును విలేకరుల సమావేశంలో వెల్లడించారు.అన్నమయ్య జిల్లాలో ట్రాక్టర్ల ముఠా గుట్టురట్టు!14 ట్రాక్టర్ల చోరీ కేసును ఛేదించిన సంబేపల్లి పోలీసులు. ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు.నిందితుల నుంచి రూ.64.20 లక్షల విలువైన 13 ట్రాక్టర్లు స్వాధీనం.మరో ట్రాక్టర్‌ను ఇప్పటికే విక్రయించినట్లు పోలీసుల గుర్తింపు.సంబేపల్లి, గాలివీడు, రాయచోటి పరిసర ప్రాంతాల్లో ట్రాక్టర్ల చోరీలు- ట్రాక్టర్లను తక్కువ ధరకు విక్రయిస్తామంటూ రైతులను మోసం చేసినట్లు వెల్లడి.ట్రాక్టర్ కొనుగోలు పేరుతో అడ్వాన్స్ తీసుకుని మోసాలకు పాల్పడినట్లు



గుర్తింపు.11 అక్టోబర్ 2026న ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు.కేసును ఛేదించిన పోలీసు సిబ్బందినిఅన్నమయ్య జిల్లా ఎస్పీ. ధీరజ్ అభినందించారు.

అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రజల్లో అవగాహన ఎంతో అవసరం

రంగారెడ్డి13: సమాజంలో అవినీతిని అరికట్టడానికి ప్రజల్లో అవగాహన పెంపొందించడం చాలా అవసరమని, ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, జవాబుదారితనం ఉండాలని బలి వక్తలు సూచించారు. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం బలిజగూడ గ్రామంలో జరిగిన అవినీతి నిరోధక అవగాహన సదస్సులో వక్తలు మాట్లాడారు. అవినీతిన రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీ సంయుక్తంగా ఈ కార్యక్రమన్ని ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రజలకు బీమా ప్రయోజనాలు ఎంత అవసరమో వక్తలు వివరించారు. ఈనెల 9న బలిజగూడలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీ ఇంకుబేషన్ మేనేజర్ టి సంధ్య, కళాశాల సస్టెయినబుల్ విభాగం



ప్రతినిధి డాక్టర్ విజయ్ కుమార్‌తోపాటు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ సీఈఓ సంజయ్ కుమార్, విజిలెన్స్ ఏఓ కొప్పుల మహేష్ డీజీఎం లలిత, విజిలెన్స్ మేనేజర్ ఎస్ వీర్ కుమార్, తార్నాక బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి బౌద్ధ వారసత్వ, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి...

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధి, పురావస్తు కట్టడాల పరిరక్షణ, పునరుద్ధరణ పనులకు రూ. 4.26 కోట్లు మంజూరు
కంబోడియా, థాయ్‌లాండ్, భారత దేశాలకు చెందిన బౌద్ధ భిక్షువులతో అంతర్జాతీయ స్థాయిలో బౌద్ధ క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌పై చర్చలు

పాలేరు13: జిల్లాలోని నేలకొండపల్లిలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాచీన బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి బౌద్ధ వారసత్వ, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. మంగళవారం నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధి, పురావస్తు కట్టడాల పరిరక్షణ, పునరుద్ధరణపై బౌద్ధ బిక్షువుల సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేలకొండపల్లి తెలంగాణలోని అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన బౌద్ధ పురావస్తు క్షేత్రాలలో ఒకటని తెలిపారు. నేలకొండపల్లి లో గతంలో నిర్వహించిన పురావస్తు తవ్వకాల ద్వారా మహాస్తూపం, బౌద్ధ విహారాలు, సమావేశ మందిరాలు, ఇతర బౌద్ధ నిర్మాణాల అవశేషాలు వెలుగులోకి వచ్చాయన్నారు.పురావస్తు ఆధారాలు ప్రాచీన కాలంలో నేలకొండపల్లి ప్రముఖ బౌద్ధ ధార్మిక, సాంస్కృతిక కేంద్రంగా విలసిల్లిందని తెలియజేస్తున్నాయని, ఈ చారిత్రక సంపదను శాస్త్రీయ పద్ధతిలో పరిరక్షిస్తూ భావితరాలకు అందించడంతోపాటు, దేశవిదేశాల బౌద్ధ యాత్రికులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యమని అన్నారు.కేవలం ఒక భవన నిర్మాణంలా కాకుండా, బౌద్ధ ధర్మానికి గౌరవ సూచకంగా, దానికి అనుగుణంగా ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల ప్రణాళిక రూపకల్పన కోసం పురావస్తు శాఖ సంచాలకులతో పాటు బౌద్ధ ధర్మ నిపుణులు శివనాగిరెడ్డి, రిటైర్డ్ ఐపీఎస్ ఉపేంద్ర రెడ్డి, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్ లక్ష్మయ్య తదితరులతో కూడిన ఒక నిపుణుల కమిటీ (కోర్ టీమ్)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బౌద్ధ భిక్షువులు, నిపుణుల సలహాలు, సూచనలను స్వీకరించి వచ్చే ఒకటిన్నర సంవత్సరంలో నేలకొండపల్లిని అత్యున్నత బౌద్ధ క్షేత్రంగా మారుస్తామని తెలిపారు. జీవనంలో మోహాలు, మాయలు వీడి, గౌతమ బుద్ధుడు చూపిన మధ్యే మార్గం ద్వారానే మానవజాతి శాంతియుతంగా జీవించగలదని, అటువంటి మహోన్నత జ్ఞానాన్ని అందించిన బౌద్ధ ధర్మ ప్రచారానికి ఈ ప్రాజెక్ట్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. భారతదేశంలోని ప్రముఖ బౌద్ధ క్షేత్రాల సరసన నేలకొండపల్లిని



టాప్-3 లో నిలపడమే లక్ష్యమని అన్నారు.కార్యక్రమంలో హెరిటేజ్ తెలంగాణ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి మాట్లాడుతూ, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ. 2.50 కోట్ల వ్యయంతో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో పర్యాటకులకు అవసరమైన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో భాగంగా పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు, సందర్శకుల మార్గాలు, ప్రాంగణ సుందరీకరణ, సమాచార సూచికలు, ఇతర మౌళిక సదుపాయాలను కల్పించడానికి ప్రాధాన్యత ఇవ్వనున్నారన్నారు. రూ. 1.76 కోట్ల వ్యయంతో ప్రాచీన బౌద్ధ విహారాలు, సమావేశ మందిరం, సంబంధిత పురావస్తు నిర్మాణాల పరిరక్షణ, పునరుద్ధరణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనులకు అవసరమైన నిధులను వైటీపీఎస్, తెలంగాణ జెన్ కో ద్వారా సమకూర్చుకున్నట్లు అన్నారు. పురావస్తు కట్టడాల అసలు నిర్మాణ స్వరూపం, చారిత్రక ప్రాధాన్యత, నిర్మాణ శైలి దెబ్బతినకుండా శాస్త్రీయ పరిరక్షణ పద్ధతుల్లో పనులను చేవట్టనున్నట్లు హెరిటేజ్ తెలంగాణ శాఖ డైరెక్టర్ తెలిపారు.కంబోడియా, థాయ్‌లాండ్, భారత దేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు నేలకొండపల్లి ప్రాచీన బౌద్ధ క్షేత్రం చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతపై ఆసక్తి వ్యక్తం చేశారు. నేలకొండపల్లి మహాస్తూపం, బౌద్ధ విహారాలు, ఇతర ప్రాచీన నిర్మాణాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి, ప్రపంచ బౌద్ధ యాత్రికులను ఆకర్షించే ప్రముఖ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు.

రైతు ఆత్మహత్య...

-కాంగ్రెస్ నేత పత్తి కృష్ణారెడ్డిని అరెస్ట్ చేయాలని టీఆర్పీ డిమాండ్...

హుజూరాబాద్ 13: భూవివాదం కారణంగా హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన రైతు కన్నబోయిన ఓదెలు ఆత్మహత్యకు కారణమైన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గ్రామ సర్పంచ్ పత్తి అనిత భర్త పత్తి కృష్ణారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజనీ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం హుజూరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజూరాబాద్ మండలం వెంకట్రావుపల్లికి చెందిన కన్నబోయిన ఓదెలు 2018లో పత్తి విష్ణువర్ధన్ రెడ్డి (పత్తి కృష్ణారెడ్డి సోదరుడు) నుంచి 1 ఎకరం 4 గుంటల భూమిని సాదా బైనామా ద్వారా 10.40 లక్షలు చెల్లించి కొనుగోలు చేశారు. అయితే కుటుంబ తగాదాలు, న్యాయపరమైన వివాదాల వల్ల ఆ భూమి రిజిస్ట్రేషన్ ఆలస్యమైంది. ?దీన్ని ఆసరాగా చేసుకున్న సర్పంచ్ భర్త పత్తి కృష్ణారెడ్డి, 2022లో రెవెన్యూ అధికారులతో కలిసి ఆ భూమిని తన పేరిట నవోదు చేసుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, గతంలో తీసుకున్న పూర్తి మొత్తాన్ని చెల్లించకుండా, కేవలం 2.70 లక్షలు మాత్రమే ఇస్తానని, "దిక్కున్న



చోట చెప్పుకోండంటూ" బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. ?తీవ్ర మనస్తాపంతో ఆత్మహత్య...ఈ బెదిరింపులు, అన్యాయంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓదలు గత నెల 2వ తేదీన క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా, చికిత్స పొందుతూ 3వ తేదీన మృతి చెందారని రజిని కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా నిందితుడు అధికార పార్టీకి చెందిన నాయకుడు కావడంతో పోలీసులు అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శించారు.

మెదక్‌లో చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం

రజక సంఘం ఆందోళన



మెదక్ అర్బన్, అక్టోబర్ 13: మెదక్ పట్టణంలో తెల్లవారుజామున చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం కావడం కలకలం రేపింది. ఈ విషయం తెలుసుకున్న రజక సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో విగ్రహం వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటన నేపథ్యంలో సీఐ మహేష్ ఆధ్వర్యంలో విగ్రహం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నిరసనకారులు సంయమనం పాటించాలని సీఐ సూచించారు. ఘటనపై పోలీసు నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. విగ్రహం వద్ద సరైన కోణంలో సీసీ కెమెరాలు లేకపోవడం, అందుబాటులో ఉన్న కెమెరాలు ఘటనను స్పష్టంగా గుర్తించే విధంగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ, ఆమె విగ్రహానికి తగిన భద్రత కల్పించకపోవడంపై పలువురు విమర్శలు గుప్పించారు. విగ్రహం ధ్వంసం విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఘటనాస్థలానికి చేరుకుని రజక సంఘం నాయకులకు మద్దతు తెలిపారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం ఘటనపై రజక సంఘం ఆధ్వర్యంలో మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వెట్టిచాకిరీ నిర్మూలనకు చైతన్యం అవసరం

పెద్దపల్లి13: సమాజంలో ఇంకా కొనసాగుతున్న వెట్టిచాకిరీ నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక నాయకులు గుండావేణ స్వామి పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పర్యటనలో భాగంగా వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రదర్శిస్తున్న అవగాహన నాటక కార్యక్రమం మంగళవారం పెద్దపల్లి జిల్లాకు చేరుకుంది. స్థానిక నాయకులు గుండావేణ స్వామి ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా కలెక్టర్‌ను, కళాకారులను కోరడంతో పెద్దకల్వల గ్రామంలో ఈ నాటక ప్రదర్శనను విజయవంతం గా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండావేణ స్వామి మాట్లాడుతూ సాంకేతికత విప్లవం సాధిస్తున్న ప్రస్తుత కృత్రిమ మేధా యుగంలో కూడా కొన్ని ప్రాంతాల్లో వెట్టిచాకిరీ వ్యవస్థ ఇంకా కొనసాగడం బాధాకరమన్నారు. పలుచోట్ల అమాయక కార్మికులతో పనులు చేయించుకుని జీతాలు ఇవ్వకపోవడం, ముందస్తు రుణాలు లేదా అప్పుల పేరుతో వారిని బలవంతంగా నిర్బంధించి పనులు చేయించడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పని వదిలి వెళ్లకుండా వారి ధ్రువపత్రాలు, విలువైన వస్తువులను యజమాను లు తమ వద్దే పెట్టుకుని తీవ్ర ఒత్తిడికి,బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు.



ఇలాంటి అన్యాయాలకు గురవుతున్న బాధితులు అధైర్యపడకుండా తక్షణమే 080-69434343 నంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందాలని ఆయన సూచించారు. వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీ యమన్నారు. పెద్దకల్వల గ్రామంలో ఈ నాటక ప్రదర్శన ఏర్పాటుకు అనుమతి కల్పించిన జిల్లా కలెక్టర్‌కు, ప్రదర్శన నిర్వహించిన ఐజేఎం కళాకారుల బృందానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.

జి .ఎన్. ఎం నర్సింగ్ విద్యార్థికి వి.ఎస్.ఎస్.ఎస్ ఆర్థిక సహాయం

రామగుండం13: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని. సప్తగిరి కాలనీలో నివాసముంటున్న సిరివేన అక్షయ జిఎన్ఎమ్ నర్సింగ్ విద్యార్థికి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థి చదువుతున్న 3 సంవత్సరాల కోర్స్ కు సంబంధించిన ఆర్థిక సహాయం అందించడానికి గోదావరిఖని మేదర్ బస్తి లో ని. చంద్రశేఖర్ కిరణ మర్చంట్ నిర్వాహకులు సిహెచ్ కిషోర్ తన తండ్రి సిహెచ్ చంద్రశేఖర్ జ్ఞాపకార్థం విద్యార్థి చదువుపించడానికి ముందుకు రావడం జరిగింది. ప్రతినెల 1000 రూపాయలు చొప్పున అమ్మాయికి ఇవ్వడం జరుగుతుంది. దీనిలో భాగంగా మంగళవారం విద్యార్థికి 4నెల వేయి రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు పూదరి కుమార్, క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యాం కుమార్ గౌడ్, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డా, సురభి శ్రీధర్ లు హాజరై మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని. దీనిలో భాగంగానే గోదావరిఖని సప్తగిరి ప్రాంతానికి చెందిన విద్యార్థికి జిఎన్ఎమ్ చదువుకోవడానికి మూడు సంవత్సరాలకు అయ్యే ఖర్చును సిహెచ్ కిషోర్ తన తండ్రి జ్ఞాపకార్థం ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు. దీనిలో భాగంగా బుధవారం వేయి రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు. మూడు సంవత్సరాల పాటు ప్రతినెల 1000 రూపాయలు చొప్పున విద్యార్థి కి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అమ్మాయి



తల్లిదండ్రులు అమ్మాయి చిన్న వయసులోనే అనారోగ్యంతో చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో ఉంటూ విద్యార్థి యొక్క అమ్మమ్మ కూలి పని చేసుకుంటూ చదువుపించడం జరుగుతుందని తెలిపారు. అమ్మాయి చదువు కోసం తమ సంస్థను ఆర్థిక సాయం కోరగా సిహెచ్ కిషోర్ చంద్రశేఖర్ కిరణ మర్చంట్ నిర్వాహకులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం చేస్తున్న కిషోర్ కు తమ సంస్థ పక్షాన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని సురభి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఇజ్జగిరి శ్యాం, క్లబ్ కార్యవర్గ సభ్యుడు బొల్లం మధు తోపాటు విద్యార్థి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాదారంలో రూ.5 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో బోరువెల్ ఏర్పాటు

నూతన బోరును ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి

తాండూర్ 13: మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. గ్రామ ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన బోరువెల్‌కు మోటారు బిగించి, మంగళవారం లాంఛనంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి డీఎంఎఫ్‌టీ నిధుల కింద రూ.5 లక్షలు మంజూరు చేయించినట్లు గ్రామ సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ తెలిపారు. మూడు నెలల క్రితం బోరువెల్ వేయగా, తాజాగా మోటారు బిగించి నీటి సరఫరా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. మాదారం గ్రామంలో చాలాకాలంగా తాగునీటి సమస్య ఉందని, ముఖ్యంగా వేసవిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీరు గ్రామ ప్రజల అవసరాలకు పూర్తిస్థాయిలో సరిపోవడం లేదన్నారు. ఈ నేపథ్యంలో నూతన బోరువెల్ అందుబాటులోకి రావడంతో నీటి



సమస్యను అధిగమించేందుకు అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. బోరు ద్వారా గ్రామ ప్రజలకు నీటిని సరఫరా చేస్తామని తెలిపారు.గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డికి మాదారం గ్రామపంచాయతీ ప్రజల తరఫున సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సూరం దామోదర్‌రెడ్డి, వార్డు సభ్యులు గొర్లపల్లి భానేష్, గోదెల లక్ష్మి, మీస లలిత, కత్తెర్ల రవికుమార్, పొట్లంచెర్ల సౌమ్య, గుండేటి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శ్రీవాణి, కాంగ్రెస్ నాయకులు పుట్ట శ్రీనివాస్, జోరిగల రమేష్, తోట శ్రీనివాస్, మీస శంకర్, ఆసంపల్లి శ్రీనివాస్, సీపీఐ నాయకులు సముద్రాల ఆనంద్, సిరికొండ సత్యనారాయణ, బొడ్డు సతీష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460